నేటి దినపత్రిక
17వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,28 జూన్ 2024




# కేసుల పరిష్కారానికి పోలీసులు చొరవ చూపాలి

- సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి గంగరాజు



**నర్సాపురం,మేజర్ న్యూస్:** ఈ నెల 29న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఆయా కోర్టులలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసుల ను ఉభయ పార్టీల సమక్షంలో సమ న్యాయం అందించుటల పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జి.గంగ రాజు కోరారు. గురువారం కోర్ట్ హాల్ లో పోలీసు ఉన్నాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కోర్ట్ లలో పెండింగ్ కేసులు తగ్గించడానికి, కక్షిదారులకు కేసుల నుండి త్వరితగతిన ఉపశమనం పొందడానికి ఈలోక్అదాలత్ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. తప్పని పరిస్థితుల్లో కోర్ట్ కి రాలేని వారు వారికి సమీపంలో ఉన్న కోర్ట్ వద్దకు వెళ్ళి గూగుల్ మీట్ ద్వారా కూడా కేసులను రాజీ చేసుకోవచ్చుననీ, ఈ సారి జరిగే లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ కేసులు రాజీ చేయడానికి అందరూ సహకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో అధనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె. శ్రీనివాస్, నర్సాపురం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అప్పలస్వామి, ఎ.పి.పి.ఎం.ఎహమీద్, రూరల్‌సబ్ ఇన్స్పెక్టర్ కె.గురవయ్య,మొగల్తూరు, యలమంచిలి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌లు ఆయా పోలీస్ స్టేషన్ కోర్ట్ ప్రతినిధులు హాజరయ్యారు.

# అతిసార వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు

## క్షేత్రస్ధాయిలో అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో డయేరియా వ్యాప్తిని పూర్తిస్ధాయిలో అరికట్టేందుకుకట్టుదిట్టమైన చర్యలుతీసుకోవాలనిసంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లాలోని యంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులతో డయేరియా వ్యాప్తి నివారణ చర్యలపై తీసుకోవల్సిన అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్బంగాఆమెమాట్లాడుతూవర్షాకాలం సందర్బంగా డయేరియా కేసులు కొన్ని మండలాల్లో నమోదు అవుతున్నాయని ఇందుకోసం జిల్లా యంత్రాంగం ఇప్పటికే పటిష్టమైన నియంత్రణ చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై, 1 నుంచి ఆగస్టు నెల చివరి వరకు డయేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపట్టేందేకుకార్యాచరణసిద్ధంచేశామన్నారు. ఇందుకోసం జిల్లా స్ధాయి టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు.ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా జిల్లాలో త్రాగునీరు కలుషితం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో1.50లక్షలమంది5 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారని, అంగన్ వాడీ కేంద్రాల్లో వున్న పిల్లలను త్రాగునీరు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని కాచిచల్లార్చిన నీరును వినియోగించేలా చూడటంతోపాటు అంగన్వాడీ కేంద్రాల సమీపంలో



సంపూర్ణ పారిశుధ్యం అమలయ్యేలా చూడాలన్నారు. కొన్ని గ్రామాల్లో డ్రైనేజీ ప్రక్కనే త్రాగునీటి కుళాయిలు ఉండటం వల్ల నీరు కలుషితం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకొని డయేరియా వ్యాప్తి నియంత్రణకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఆర్వో ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ క్లోరినేషన్ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ కె. ఎస్.ఎస్. సుబ్బారావు,డిపివో శ్రీనివాస్ విశ్వనాధ్, డిఆర్డిఏ పిడి డా.ఆర్.విజయరాజు,ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ సత్యనారాయణ,డిఐవోడా.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 2,32,885 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు

## - జూలై నెలకు రూ.155.71 కోట్లు ఇంటింటికి పంపిణీ

**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య జిల్లాలోని తాహాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పంపిణీ, సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు చర్యలు, వివిధ సర్టిఫికెట్లు జారీ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన పెన్షన్ దారులకు జులై ఒకటో తేదీ ఉదయం 6.00 గంటలకు ఎట్టి పరిస్థితుల్లో పింఛన్ల పంపిణీ ఇంటి వద్దనే అందజేసేలా ప్రారంభం కావాలని ఆదేశించారు. ఇందుకు పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు, మండలాల్లో ఎంపీడీవోలు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షన్లకు పంపిణీకి సచివాలయ ఉద్యోగులను వినియోగించాలని, వారు సరిపోని పక్షంలో నిర్దేశించిన శాఖల ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా ప్రతి ఉద్యోగికి 50 పెన్షన్లు పంపిణీకి మించకుండా క్లస్టర్ల వారీగా మ్యాపింగును వెంటనే పూర్తి చేయాలన్నారు. జూలై ఒకటో తేదీన అందుబాటులో ఉన్న ఏ ఒక్కరికి పెన్షన్ అందలేదు అనే ఫిర్యాదు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లాలోని 2,32,885 మంది పింఛన్దారులకు జూన్ నెల వరకు రూ.69.05 కోట్లు పంపిణీ కాగా, జూలై నెలలో 15 రకాల



పింఛన్దారులకు అదనంగా పెంచిన మొత్తంతో కలిపి రూ.97.69 కోట్లు, అందజేయనున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాహాసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న వివిధ ధ్రువపత్రాలను వెంటనే జారీ చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి కె.సి.హెచ్.అప్పారావు, డిఆర్డిఏ పిడి యం.యస్.యస్.వేణు గోపాల్, భీమవరం డివిజన్ డియల్డివో ఏ.వి.అప్పారావు, డిపిఓ విక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# నీటి పారుదల అంశాలపై మంత్రి 'నిమ్మల' సమీక్ష



**అమరావతి/పాలకొల్లు,మేజర్‌న్యూస్:** వెలగపూడి సచివాలయంలో గురువారం ఇరిగేషన్ అంశాలపై రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖమంత్రినిమ్మలరామానాయుడు చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పి.కేశవ్, జలవనరుల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్,జలవనరులశాఖ సలహాదారులు ఎం వెంకటేశ్వరరావు, చీఫ్ ఇంజనీర్ సినారాయణ రెడ్డి, ఏపీ ప్లానింగ్ కమిషన్ బోర్డు వైస్ చైర్మన్ కుటుంబరావు, పోలవరం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో తల్లీ,కుమారుడు మృతి



**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి ఈదర గ్రామానికి చెందిన దొండపాటి నాగరత్నం(తల్లి60),కుమారుడు దొండపాటి రామదాసు (40) గురువారం బట్టలు ఆరేస్తుండగా,విద్యుత్తు షాక్ తగిలి ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుని పరిశీలించారు.

# నేడు ప.గో.కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్న సి.నాగరాణి



**భీమవరం,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా సి.నాగరాణి ని నియమిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను విడుదల చెసింది. జిల్లాల పునర్విభజన తర్వాత తొలిసారిగా మహిళా కలెక్టర్‌గా పి.ప్రశాంతి నియామకంకాగా వీరు 4.4.2022 నుండి 17.2.2024 వరకు బాధ్యతలు నిర్వహించారు. వీరి బదిలీ అనంతరం జిల్లా కలెక్టర్ గా సుమిత్ కుమార్ ను నియమించడం జరిగింది. వీరు ఎన్నికల సమయంలో 20.2.2024 నుండి కొద్ది నెలలు పనిచేయాగా, ఇటీవల బదిలీల్లో చిత్తూరు జిల్లాకు కలెక్టర్‌గా నియమించారు. ప్రస్తుతం పశ్చిమగోదావరి జిల్లాకు కలెక్టర్ గా సి.నాగరాణి ని నియమించారు. వీరు తొలిసారిగా కలెక్టర్ బాధ్యతలను చేపట్టనున్నారు. ఇంతకుముందు వీరు ఐటీడీఏ, గ్రామీణ ఉపాధిహామీ, చేనేత-జౌళి, సాంకేతిక విద్య వంటి కీలక శాఖల్లో పని చేసియున్నారు. 2011 నుండి 2014 వరకు ఐటీడీఏ పీవోగాను, తర్వాత గ్రామీణ ఉపాధి హామీ పనుల డైరెక్టర్ గా విధులు నిర్వహించారు. చేనేత జౌళిశాఖ సంచాలకురాలిగా 2022 ఆగస్టు వరకు విధుల్లో ఉన్నారు. ప్రస్తుతం సాంకేతిక విద్యా విభాగానికి డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. తాజా బదిలీల్లో జిల్లా కలెక్టర్‌గా పశ్చిమగోదావరి జిల్లాకు కేటాయించడం జరిగింది. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా సి.నాగరాణి పదవీ బాధ్యతలను చేపట్టనున్నారు.

# 1న ఇంటివద్దే పెంచిన పెన్షన్ల పంపిణీకి సర్వం సిద్ధం

## - అరియర్స్‌తో కలిపి రూ.7వేల రూపాయలు అందజేత
## - 2.68 లక్షల మందికి రూ.183 కోట్ల పంపిణీకి ఏర్పాట్లు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 1న పెంచిన మొత్తం పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసినట్లుజిల్లాకలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. జిల్లాలో వివిధరకాలపెన్షన్ల పొందుతున్న 2లక్షల 68వేల 904 మందికి జూలై 1వ తేదీన రూ.183 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరంనుండిజిల్లాలోని యంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లతో కలెక్టర్‌రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల పంపిణీ సంబంధించిన అంశాలపై అధికారులకు కలెక్టర్ వెట్రిసెల్వి దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1వ తేదీన పెన్షన్ దారుల ఇంటింటికి వెళ్లి సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని ఆదేశించారు.

ఏప్రిల్ 1 నుంచి పెంచిన పెన్షన్లు అమల్లోకి వస్తాయని తద్వారా జూలై 1నఒకోక్క పెన్షన్‌దారుడురూ.7వేలు పొందుతారన్నారు. అతర్వాత నెల నుండి నెలకు రూ.4 పెన్షన్ అందుకుంటార న్నారు.ఒకొక్క సచివాలయ ఉద్యోగికి 50 ఇళ్లను కేటాయించడం జరిగిందని,50 ఇళ్లకంటే ఎక్కువ ఉంటే వేరే శాఖల ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే పంపిణీకి సిద్ధం చేయాలని తెలిపారు.

ఎట్టి పరిస్ధితుల్లోను ఆశావర్కర్లను పంపిణీకి వినియోగించరాదని స్పష్టం చేశారు.ఈనెల 29వ తేది శనివారం రోజునే బ్యాంకు వద్దనుండి బందోబస్తుతో పెన్షన్ల సొమ్మును డ్రా చేసుకొని జాగ్రత్తపరచాలన్నారు.

ఈనెల28వతేదీ ఉదయాని కల్లా పెన్షన్ల మ్యాపింగ్ పూర్తిచేయాల న్నారు. పంపిణీ బయోమెట్రిక్ తోనే నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పెన్షన్ల పంపిణీలో ఎటువంటి ఫిర్యాదులు అందినా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరిం చారు. ఉదయం 6 గంటల నుంచే పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కావాలనిమొదటిరోజే 95శాతంపంపిణీ పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, డిఆర్డిఏ పిడి డా.ఆర్.విజయరాజు,డిపివోశ్రీనివాస్ విశ్వనాథ్,ఎల్‌డియం నీలాద్రి తదితరులు పాల్గొన్నారు

# అంతరించిన అరాచక పాలన : ఎమ్మెల్యే చింతమనేని




**పెదవేగి,మేజర్‌న్యూస్:**ఐదేళ్ల అరాచకపాలనకు ప్రజలే చరమగీతం పాడారని, ఇకపై అంతా సంక్షేమమే అజెండాగా చంద్రబాబునాయుడు సారధ్యంలో పాలన సాగుతుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలకార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పింఛన్ల దగ్గరనుంచి సంక్షేమ పధకాలను అందించే వరకు తమకు అన్యాయం జరిగిందని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ప్రభాకర్ ప్రజలు జగన్రెడ్డి అరాకత్వంతో ఐదేళ్లపాటు నరకాన్ని చూశారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి నెట్టిన జగన క్కు ప్రజలే తగిన బుద్ధి చె ప్పారని, ప్రతిపక్షం హోదా కూడా లేకుండా చేసి,కోలుకోలేని దెబ్బ కొట్టారని ఆయన చెప్పారు.ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి పదవిని చేపట్టడమే రాష్ట్రానికి వెలుగు తీసుకొచ్చిందని, ఇకపై అంతా సంక్షేమమే తప్ప సంక్షోభం అనే మాటకే తావు ఉండదని ఆయన పేర్కొన్నారు.గుండుగొలనుకుచెందినవృద్ధురాలికి సంబంధించిన భూసమస్యను పరిష్కరించాల్సిందిగా ఆర్డీవోకు తెలిపారు. దీంతోపాటు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా అమలు చేయాలని, సురక్షితమైనతాగునీటినిసరఫరాచేయాలనిఅదికారులకు సూచించారు. సీఈవో కె.సుబ్బారావు,డీపీవో తూతిక శ్రీనివాస్ విశ్వనాద్, ఎంపీడీవోలు వెంకటరమణ,ప్రణవి,పార్టీ నాయకులు బొప్పన సుదాకర్, తాతా సత్యనారాయణ,మంచినేని శ్రీనివాసరావు,మాగంటి నారాయణప్రసాద్, మేరుగు నాగరాజు,మోతుకూరి నాని,తలకొండ జమలయ్య,కొర్రపాటి రఘు, ఏనుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మావుళ్ళమ్మ అమ్మ వారి నగరోత్సవం ప్రారంభించిన ఎమ్మెల్యే



**భీమవరం,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని సుప్రసిద్ధ గ్రామ దేవత భీమవరం పట్టణ ఇలవేల్పు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జ్యేష్ఠ మాసం జాతర మహోత్సవాలలో భాగంగా గురువారం మధ్యాహ్నం అమ్మవారి నగరోత్సవంను ప్రత్యేక పూజలు అనంతరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రారంభించారు. దేవస్థానము, నీరుల్లి కూరగాయల పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో జ్యేష్ఠ మాస జాతర మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముందుగా శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలోఅమ్మవారికిఎమ్మెల్యే రామాంజనేయులు దేవస్థాన ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ, అర్చక బృందంచే ప్రత్యేక పూజలు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. అందంగా అలంకరించిన పుష్ప రథంపై అమ్మవారి ఉత్సవ మూర్తిని కొలువు తీర్చి మేళ తాళాలు మంగళ వాయిద్యాలు గరగల నృత్యాలు, డప్పు వాయిద్యాలతో నగరోత్సవం ఆద్యంతం కన్నులపండుగసాగింది. జాతర మహోత్సవము నిర్వహణనిమిత్తం దేవ స్థానము నుండి రూ.2 లక్షలను ఎమ్మెల్యే చేతుల మీదుగా నీరుల్లి కూరగాయల పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటి అధ్యక్షులు రామాయణం గోవింద రావుకి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్,జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, కోళ్ళ నాగేశ్వర రావు,కార్మూరి సత్యనారాయణ,ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా కలెక్టర్‌కు టిడిపి నేత 'దాసరి' శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెట్రి సెల్వికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు. నూతన ప్రభుత్వంలో నూతనంగా వచ్చిన కలెక్టర్ సారధ్యంలో ఏలూరు జిల్లా మరింత ప్రగతి పదంలో నడవాలని ఆయన ఆకాంక్షించారు.

# సీఐ,ఎస్ఐ, కానిస్టేబుళ్లకు ఎస్.పి ప్రశంసలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ముదినేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు కాబడిన కేసులో అత్యంత ప్రతిభ కనబరిచిన కైకలూరు రూరల్ సీఐ బి. కృష్ణ కుమార్, ముదినేపల్లి ఎస్సైడి.వెంకట్‌కుమార్‌ని, హెడ్ కానిస్టేబుల్ 4070 టి.శంకర రావు, కానిస్టేబుల్ 4203 నాగబాబు లను జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ప్రశంసించారు. గురువారం ఆ కేసులో ప్రతిభ కనపర్చిన వారికి నగదు, ప్రోత్సాహక బహుమతులను అంద చేశారు.

# చిన వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ద్వారకాధీశుని హుండీ లెక్కింపు ప్రమోద కళ్యాణ మండపము నందు గురువారం అత్యంత భద్రతా వలయంలో 24 రోజులకు గాను లెక్కించగా శ్రీవారికి నగదు రూపేణా రూ.2 కోట్ల71లక్షల10వేల 244 లు అలాగే భక్తులు చే సమర్పించిన కానుకల రూపేనా బంగారం 276 గ్రాములు వెండి 6.837 గ్రాములు పాత500రూ నోట్లు (24)1000 (5) 2000(6) నోట్లు అలాగే పలు దేశాల విదేశీ కరెన్సీ నోట్లు లభించినట్లు.ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు.హుండీ లెక్కింపులో అన్ని విభాగాల దేవస్థానం సిబ్బంది,శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

# కొప్పర్రులో విద్యుత్ షాక్‌తో పారిశుద్ధ్య కార్మికుడు మృతి



**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోనికొప్పర్రు గ్రామానికి చెందిన చంద్రపాల్ అనే పారిశుద్ధ్య కార్మికుడు కొప్పర్రు మంచినీటి చెరువు వద్ద మోటర్‌వేస్తుండగా ప్రమాదవ శాత్తు కరెంట్ షాక్ కొట్టి మరణించాడు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఘటనా స్థలానికి చేరుకుని, ప్రమాదానికి గల కారణాలు తెలుసుకుని, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారికి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు.

# విద్య ,వైద్యం,ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే బాలరాజు



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** విద్య వైద్యం ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెడతామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని కోటరామచంద్రపురం ఐటీడీఏ వద్ద అన్ని శాఖల అధికారులతో ఐటీడీఏ పీవో మల్లవరపు సూర్యతేజ ఎమ్మెల్యే బాలరాజు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఒక్కొక్క శాఖపై పూర్తి వివరాలను పిఓ సూర్య తేజ అడిగి తెలుసుకున్నారు. ఆయా శాఖల అధికారులు పనుల పురోగతిని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ఆర్అండ్ఆర్ భూములకు సంబంధించిన వివరాలు కాలనీలో నిర్వాసితులకు అందుతున్నమౌలిక సదుపాయాల కల్పనపై తాసిల్దార్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏమైతే హామీలు ఇచ్చామొ ఆ హామీలు అమలుపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ముఖ్యంగా విద్య వైద్యం ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెడతానని ఆయనపేర్కొన్నారు.ఎమ్మెల్యే హోదాలో మొదటిసారిగా ఐటీడీఏకు విచ్చేసిన బాలరాజుకి అధికారులుస్వాగతం పలికారు.ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ నాయుడు మేనేజర్ ప్రకాష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
శుక్రవారం
28 జూన్ 2024
2

# డ్రైనేజీ పొంగి రోడ్డు పైకి ప్రవహిస్తున్న నీరు

పాలకొల్లు,మేజర్‌న్యూస్: పట్టణములో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో కొద్దిపాటి వర్షానికి డ్రైన్లు పొంగి రోడ్డు పైకి నీరు చేరుతుందని ఆ ప్రాంత నివాసులు వాపోతున్నారు, 31 వార్డులలోను ఇదే పరిస్థితినెలకొని ఉంది, మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ కరువడంతో డ్రైనేజీ రోడ్లు కలిసిపోవడం అటుగా వెళ్లే విద్యార్థులు ఎక్కడ డ్రైనేజీలో పడిపోతాము అని భయపడుతున్నారు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు, మేస్త్రిలు వార్డుల్లో సంచరించకుండా వారి విధులను దుర్వినియోగం చేస్తున్నారని పలువురు అంటున్నారు, మున్సిపల్ కమిషనర్ దీనిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# శ్రీ వైఎన్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**నర్సాపురం,మేజర్ న్యూస్:** శ్రీ వై ఎన్ కళాశాల హెచ్.ఆర్.డి. సెంటర్ నందు 29వ తేదీ శనివారం నేషనల్ సర్వీసెస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎంప్లాయిబిలిటీ అండ్ ట్రైనింగ్ వారి ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించబడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. చింతపల్లి కనకారావు తెలిపారు. ఈ జాబ్ మేళాలో యాక్సిస్ బ్యాంక్,ఎ.పి.ఎ.సి. ఫైనాన్షియల్ సర్వీసెస్,అపోలో ఫార్మసీస్, పే.టి.యమ్., ముత్తూట్ ఫైనాన్స్ వంటి మొదలయిన సంస్థల ప్రతినిధులు హాజరై ఎంపికలు నిర్వహిస్తారు. డిగ్రీ, పి.జి,ఎం.బి.ఎ.అర్హత కలిగిన విద్యార్థులు పాల్గొని ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ ఎంపికలకు వై.ఎన్.కళాశాల విద్యార్థులతో పాటు ఇతర కళాశాల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. హాజరు కాగోరు విద్యార్థులు తమ సెంటర్ డైరెక్టర్ డా.చినమిల్లి శ్రీనివాస్ను 9440085679 సంప్రదించవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

# కౌలు రైతులకు రూ.2 వేల కోట్లు కేటాయించాలి

## 2011చట్ట ప్రకారం కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి



**ఉంగుటూరు,మేజర్‌న్యూస్:** జిల్లా వ్యవసాయ పంట రుణ ప్రణాళికలో కౌలు రైతులకు రూ.2 వేల కోట్లు కేటాయింపు చేయాలని, వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన కౌలు చట్టాన్ని రద్దు చేసి 2011 భూ అధీకృత సాగుదారు చట్ట ప్రకారం కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి వడ్డీ లేని పంట రుణాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. గురువారం ఉంగుటూరు మండలంలోని కైకరం ప్రజా సంఘాల కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దుడే కేశవ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో 70 శాతం భూములను సాగు చేస్తున్నది కౌలు రైతులేనని చెప్పారు. 2011 చట్ట ప్రకారం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు రెవిన్యూ అధికారులు గ్రామసభల ద్వారా అందించే ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. కౌలు రైతుల సంఘం జిల్లా కన్వీనర్ కొర్ని అప్పారావు మాట్లాడుతూ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కౌలు రైతుల సమస్యలపై విస్తృతంగా సంతకాలు సేకరించి జులై 15వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలవనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో రైతు సంఘం సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, ఇందుకూరి వెంకట్రాజు, అల్లు గోవింద్, కె.నాగేశ్వరరావు,కప్పల వెంకటరత్నం,వర్రి శ్రీరాములు, ఎన్.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వీరాంజనేయ స్వామికి శుభాకాంక్షలు తెలిపిన'దాసరి'



**అమరావతి,ఏలూరు,మేజర్‌న్యూస్:** అమరావతి సచివాలయంలో మూడో బ్లాక్ ఫస్ట్ ఫ్లోర్ నందు కొండెపి ఎమ్మెల్యేగా గత ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యల పట్లవీరోచితంగా పోరాడి,పార్టీ పట్టిష్టతను కాపాడి ,మరోసారి శాసన సభ్యునిగా ఎన్నికై ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన డోల వీరాంజనేయ స్వామికి టీడీపీరాష్ట్ర కార్యదర్శిదాసరి ఆంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని నిరూపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, విద్యా, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల జాతీయ తెలుగుదేశ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తాం

## - ఎమ్మెల్యే నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. గురువారం పట్టణంలోని మిషన్ హైస్కూల్, ఎల్‌బి చర్ల గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్, ఎల్‌బి చర్ల ఎస్సీ గురుకుల పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్‌ను విద్యార్థులకుఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలతో ప్రభుత్వ రంగ విద్యార్థులు పోటీపడేలా అన్ని వసతులు సమకూరుస్తున్నామని, విద్యాసంవత్సరం ప్రారంభంలోనే వారికి అవసరమైన సామాగ్రి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ,తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,ఎంఈఓ పుష్ప రాజ్యం వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అన్న క్యాంటీన్ అన్నదానం



**కైకలూరు,మేజర్‌న్యూస్:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలు మేరకు డొక్కా సీతమ్మ స్ఫూర్తితో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ 9వ రోజుకు చేరుకుంది. భుజవలపట్నం గ్రామానికి చెందిన దండు వర్మ ఆర్థిక సహాయంతో గురువారం సుమారు 400 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కొల్లి వరప్రసాద్ మాట్లాడుతూ రెబల్ స్టార్ ప్రభాస్ కల్కి చిత్రం విడుదల సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసిన వర్మకి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దండు రాముని ఎన్డీఏ కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పూల రాజి,పెరిచెర్ల ప్రసాద్ రాజు, ఏఈ శ్రీనివాస్,వీర మహిళ తోట లక్ష్మీ, తెలుగు యువత నాయకులు వీరబత్తిన సుధా,ఎంపీటీసీమంగినేనిరామకృష్ణ,పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో భార్యాభర్తల మృతి

## - ఎమ్మెల్యే బొలిశెట్టి ఆవేదన



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** విద్యుత్ షాక్ గురై భార్యాభర్తలు మృతి చెందిన దుర్ఘటన గురువారం పట్టణంలో విషాదం నింపింది. స్థానిక 6వ వార్డులో గట్టిం అన్నపూర్ణ (55)సం భర్త గట్టిం వెంకన్న (60)సం నివాసం ఉంటున్నారు. మృతురాలు గట్టిం అన్నపూర్ణ మోటార్ స్విచ్ ఆన్ చేస్తూ ఉండంగా వైర్ లీకేజీ ఉండడంతో విద్యుత్ షాకుకు గురైంది. భార్యను కాపాడదామని వెళ్ళినందుకు భర్త గట్టిం వెంకన్న కూడా షాక్‌కు గురై అక్కడికక్కడే భార్యాభర్తలు మృతి చెందారు. కాగా విద్యుత్ ఘాతంతో దంపతులు మృతి చెందిన సంఘటనపై ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆందోళనవ్యక్తంచేశారు.విద్యుత్ సిబ్బందిని,పట్టణ పోలీసులను సంఘటనా స్థలానికి వెళ్ళమని ఆదేశించారు .మృతుల కుటుంబానికి సంతాపం తెలియజేశారు.పట్టణసిఐతో పాటు ట్రాన్స్‌కో అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా వర్షంలో విద్యుత్ వైర్ జాయింట్ల వద్ద లీకేజీ ఉండడం భార్యాభర్తలు ఇరువురు ప్రక్కనే ఉండడం వల్ల ఇద్దరు మృతికి కారణమైంది. వర్షాకాలంలోవిద్యుత్‌విషయంలో వినియోగ దారులు జాగ్రత్త వహించాలని ట్రాన్స్ కో అధికారులు కోరారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

## - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రైతుల సమస్యలు పరిష్కరించాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపులో భాగంగా రైతాంగ సమస్యలపై స్థానిక తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఏలూరు ఏరియా రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. రైతు సమస్యలు పరిష్కరించాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని, రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా డేగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిందని, ప్రభుత్వం ప్రకటించిన సాగు సాయం రైతుకు రూ. 20 వేలు ఈ ఖరీఫ్ సీజన్ లోనే అందించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ నూతన ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు చేసిన బకాయిలు రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, బళ్ళ కనక దుర్గ రావు, పోటేలు పెంటయ్య, శుభ్దార్ ఖాన్,కొండేటి రాంబాబు,ఉప్పులూరి లక్ష్మీ, భవాని,గొర్లి స్వాతి,కనకంజగన్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# దాతలు ముందుకు రావడం అభినందనీయం



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందు కురావడం, ఈ మేరకు పలు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయటం అభినందనీయమని సామాజిక కార్యకర్త మండే సుధాకర్ అన్నారు. భీమడోలు మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన విశ్రాంత ఉపాధ్యాయులు పల్లా ఆదినారాయణ సంస్మరణార్థం ఆయన కుమారులు రాజమండ్రిలో న్యాయవాదిగా పని చేస్తున్న త్రినాధ రావు 15వేలరూపాయల విలువ గల పాఠ్య పుస్తకాలేతర అంశాలను,వస్తువులను జె.ఎంఎం.పురం ఎంపిపి ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు గురువారం సాయంత్రం అందజేశారు.

విద్యార్థుల తరపున వాటిని స్వీకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మలాకుమారి అతిథుల చేతుల మీదుగా వాటిని విద్యార్థులకు అందజేశారు.ఇదే క్రమంలో పాఠ్య పుస్తకాలేతర అంశాలతో పాటు వివిధ నీతి కథల పుస్తకాలను విద్యార్థులకు అందజేసిన దాతలను అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ బీబీ పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో వరదలు, తూఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలనుసమర్థవంతంగాఎదుర్కొనేందుకు అవసరమైన సంసిద్ధతపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో గ్రామ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి అధికారులను ఆదేశించారు.

స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులోగురువారం ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు సంసిద్ధతపై ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సూర్యతేజ, ఆర్డీఓలు ఎన్.ఎస్.కె.ఖాజావలి, కె.అద్దయ్య, వై.భవానీశంకరి,వివిధ శాఖల అధికారులతో డిఆర్ఓ సమీక్షించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ పుష్పమణి మాట్లాడుతూ జిల్లాలో కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం, తదితర మండలాల్లోని గోదావరి పరివాహక గ్రామాలు వరదలు, తూఫానుల కారణంగా ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు.లైఫ్ జాకెట్లు,లైఫ్ బోట్లు, గజఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవా లని మత్స్య శాఖాధికారు లను ఆదేశించారు. వరదలు, తూఫాన్లు హెచ్చరికలు జారీ అయిన వెంటనే ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటువారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు, డిఆర్డిఏ పీడీ విజయరాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.శర్మిష్ఠ, ఆర్‌డబ్ల్యుఎస్,రోడ్లు భవనాలశాఖ సూపెరింటెండింగ్ ఇంజినీర్లు సత్యనారాయణ,జాన్ మోషే, పశుసంవర్ధక శాఖ జెడి నెహ్రూబాబు, వ్యవసాయ శాఖాధికారి హబీబ్ భాషా, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీకి ప్రత్యేక కార్యచారణ

## - సీఎస్ నీరబ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీకి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కే. వెట్రిసెల్వి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ కు తెలిపారు. ఏపి సచివాలయం నుండి గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సమీక్షించారు. ఏలూరు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి,డీఆర్డీఏ పీడీ ఆర్.విజయరాజు పాల్గొన్నారు.

జిల్లాలో పెన్షన్ల పంపిణీ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తొలుత సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ, వార్డ్ సచివాలయ ఉద్యోగులు పెన్షన్ దార్ల ఇళ్లకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షన్ల పంపిణీకి ఒకొక్క ఉద్యోగికి 50 ఇళ్ళు కేటాయించాలన్నారు. అదనంగా అవసరమైతే ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే వినియోగించాలన్నారు.పెన్షన్లదార్లకు



మొత్తం7వేల రూపాయలు ఈనెలలో చెల్లింపునకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు,ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్. వెంకటకృష్ణ,లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ నీలాద్రి, ప్రభృతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు,బ్యాగ్‌లు పంపిణీ

**ఏలూరు,మేజర్‌న్యూస్:** వెంకటాపురం పంచాయతీ 5వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు,స్కూల్ బ్యాగ్‌లు,లంచ్ బాక్స్ లు,ఉచిత పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగారెడ్డి అప్పల నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ జనసేనపార్టీఇంచార్జ్‌రెడ్డి అప్పల నాయుడు, తెలుగుదేశం పార్టీరాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ పాఠశాల ప్రారంభ సమయంలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్ లు,లంచ్ బాక్స్‌లు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని, భగవంతుడు ఇచ్చిన దానిలోపేదవారికి చేతనైనసాయం అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బేతాళ సుదర్శన్, జనసేన క్లస్టర్ ఇంచార్జీ రెడ్డి గౌరీ శంకర్,నాయకులు వేముల బాలు,లావేటి రమణ,రావాడ లక్ష్మణరావు, జనసేన రవి,బలరాం తెలుగుదేశం పార్టీ మాజీ వార్డు మెంబర్



బాలరాజు, టిడిపి నాయకులు మన్యం కృష్ణ,పరసా రాంబాబు, రాయవరపు బుల్లెబ్బాయ్, మావూరి గంగాధర్ రావు,గంపా విఠల్,పరసా ప్రసాద్ వివిధ హోదాల్లోఉన్నజనసేనతెలుగుదేశంపార్టీల నాయకులు ,కార్యకర్తలు,జన సైనికులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

## - సత్వరమే మెరుగైన చికిత్స అందేలా చూడాలంటూ చింతమనేని ఆదేశాలు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల సమీపంలోని జాతీయ రహదారిపై ఆర్టీసి బస్సు-వ్యాను ఢీకొన్న ఘటనలో అదుపు తప్పిన వ్యాను బొదేలోకి వెళ్ళిన ప్రమాద ఘటనలో ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంగా లాయగూడెం గ్రామానికి ఇద్దరు యువకులు గాయపడ్డారు .కూచిపూడి అర్జున్ 20 సంవత్సరాలు, ఉప్పాటి శ్యామ్ బాబు 20 సంవత్సరాలు వయస్సు గల ఇరువురు యువకులు తీవ్రగాయాల పాలయ్యారు. ప్రమాద స్థలానికి సమీపంలోనే ఉన్న నల్లజర్ల ఎస్సై దుర్గా ప్రసాద్ తన సిబ్బందితో కలిసి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ హుటాహుటిన ఏలూరు సర్వజన ఆసుపత్రికి చేరుకుని బాధితులను,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గాయాల తీవ్రత, అందిస్తున్న వైద్య చికిత్సపై ప్రభుత్వ వైద్య సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించేలా చూడాలని,సంబంధిత వైద్యులు కనుక ఎవరైనా అందుబాటులో లేకపోతే, వెంటనే క్షతగాత్రులను సంబంధిత స్పెషాలిటీ హాస్పిటల్స్‌కు ప్రభుత్వ అంబులెన్స్‌లో తరలించి మెరుగైన వైద్యం అందించాలనిఎమ్మెల్యేచింతమనేని ప్రభాకర్ ఏలూరు సర్వజన



ఆసుపత్రి ఎమర్జెన్సీ విభాగం వైదులకు సూచించారు. క్షతగాత్రుల బంధువులతో మాట్లాడుతూ అధైర్య పడవద్దని, అర్జున్, శ్యామ్ ఇద్దరికీ పూర్తి స్థాయిలో కోలుకునేల చూస్తామని, అన్ని విధాలా తాను అండగా ఉంటాను అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం ఏలూరు సర్వజన ఆసుపత్రిలో ప్రమాద, అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతూన్న పలువురు బాధితులను చింతమనేని ప్రభాకర్ పరామర్శించారు.

# పిజి లాసెట్‌లో సయ్యద్ షీమాకు 9వ ర్యాంక్



**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** ఏపి పిజి లాసెట్ 2024 రెండు సంవత్సరాల కోర్సులో ప్రవేశం కోసం ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలో చింతలపూడికి చెందిన సయ్యద్ షీమా తరణ్ణమ్ రాష్ట్రంలో 9వ ర్యాంకు సాధించారు.ఈ ప్రవేశ పరీక్ష లో 87 మార్కులు సాధించి ఈర్యాంకు పొందారు చింతలపూడిలోనిసిటీపబ్లిక్ హైస్కూల్‌లో పదవ తరగతి వరకు ,శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియేట్ తరువాత భీమవరం డియన్ ఆర్ లా కళాశాలలో 5సంవత్సరాల బిఏ యల్‌యల్‌బి విద్యను అభ్యసించారు.ప్రస్తుతం చింతలపూడిబార్ అసోసియేషన్‌లో సభ్యులు గా వున్నారు .పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగ పరమైన హక్కుల ను అందేలా కృషి చేయటమే తన ఆశయం అని సయ్యద్ షీమా తరణ్ణమ్ అన్నారు.ఈమె తండ్రి సయ్యద్ జఫ్రుల్లా యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నారు.

# ఎస్.సి వర్గీకరణకు చంద్రబాబు ఇచ్చిన హామికి మాల మహానాడు నిరసన



**భీమవరం,మేజర్‌న్యూస్:** కుప్పం సభలో చంద్రబాబు ఎస్సీ వర్గీకరణజిల్లాలవారీగా చేస్తామంటం పట్ల నిరసన తెలియజేస్తూ భీమవరం అంబేద్కర్ సెంటర్లో వినతి పత్రాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ అందించారు. గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ కార్యక్రమంలో పుష్పరాజ్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమితో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి కొద్దికాలంలోనే చంద్రబాబు నాయుడుకుప్పంసభలో మాదిగలందరూ తనకు అండగా ఉన్నారని, అందువలన జిల్లాల వారిగా ఎస్సీ వర్గీకరణ చేస్తాను అనడంసరికాదని, సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగాతీర్పు ఇచ్చిందని,దాన్ని దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు.మాలలుకూడా మీకుఓటేశారని,వర్గీకరణపేరుతో దళితులను విడదీయడం సరికాదని అంటూబి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చామని అన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**భీమడోలు,మేజర్‌న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడం ద్వారా ఆరోగ్య పరిరక్షణ చేసుకోవచ్చని భీమడోలు పంచాయితీ విస్తరణాధికారి ఎ.సుందరి తెలిపారు. మండలంలో కొనసాగు తున్నప్రత్యేకపారిశుధ్య కార్యక్రమాల నిర్వహణలో భాగంగా పంచాయతీ విస్తరణ అధికారి గురువారంసాయంత్రం.ఆగడాలలంక,చెట్టున్న పాడుగ్రామ పంచాయతీలను సందర్శించారు.ఈ సందర్భంగా సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులుమురళీకృష్ణ, డివెంకట్రావుతో వారిపరిధిలో కొనసాగు తున్న పారిశుధ్య పరిరక్షణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా ఆగడాల లంకజిల్లా పరిషత్ ఓరియంట్ ఉన్నత పాఠశాలను సందర్శించిన పంచాయతీ విస్తరణ అధికారి విద్యార్థులతో మమేకమయ్యారు. పారిశుధ్య పరిరక్షణలో వారి పాత్ర చాలా కీలకమని, ఈ విషయమై వారు ఇతరులను చైతన్య పరచాలని కోరారు. ఇదే క్రమంలో అంగన్వాడీ కేంద్రాలు, వివిధ పాఠశాలలను సందర్శించారు.

తాగునీరు కలుషితం కాకుండా చూసే క్రమంలో రక్షిత మంచినీటిపథకపుట్యాంకులను శుభ్రంచేయటం,సంబంధిత తేదీలను ప్రదర్శించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తరచుగా తాగునీటి పరీక్షలు చేయాలని సూచించారు.